ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-08-2025,శుక్రవారం

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు - మంత్రి లోకేష్



## .ఎపిలో 45వేల కోట్ల పెట్టు బడులు
## .4రోజులపాటు విజయవంతంగా సింగపూర్లో పర్యటన
## .20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు
## .రాష్ట్ర విద్య,ఐటి,శాఖల మంత్రి నారాలోకేష్ తెలిపారు

**విజయవాడ, ఆగస్టు1:**రాబోయే అయిదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి) సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఎపిలో45 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందంకు దుర్చుకున్నామని రాష్ట్ర విద్య ఐటి,శాఖల మంత్రి నారాలోకేష్,తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజులపాటు విజయవంతంగా సింగపూర్లో పర్యటన పూర్తిచేశాం ఇది రాష్ట్రంలో యువతకు గుడ్ న్యూస్, జగన్కు బ్యాడ్ న్యూస్ అని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారాలోకేష్ అన్నారు.ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడులసాధన,బ్రాండ్ ఇమేజ్ను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 4రోజుల పాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను ఆయన వివరించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.1995 నుంచి సింగపూర్తో సిఎం చంద్రబాబుకు అనుబంధం ఉంది.రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు.ముఖ్యమంత్రి ఉదయం 8నుంచి రాత్రి11.30 వరకు రాష్ట్రంకోసం అహర్నిశలు కష్టపడు తున్నారు.సిఎంతోపాటే మేంకూడా పోటీ పడిపనిచేస్తున్నాం.రికార్డులను సరిచేయడానికే వెళ్లామన్నారు.అధికారంలోఉన్నా,లేకపోయినా చంద్రబాబును అక్కడి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.కొందరు హైకమీషనర్ కు రాష్ట్రంలోఆస్థిరమైన ప్రభుత్వం ఉందని,పెట్టుబడులు పెట్టొద్దని ఈ మెయిల్ పంపారు.మేం ఆరా తీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన వైసిపి నేతలతో తరచూమాట్లాడినట్లు తేలిందని,రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరలేపారు. టిసిఎస్ కు 99 పైసలకే భూములిస్తే కోర్టులో కేసులు వేశారు. చెన్నైయిలో ఒక కంపెనీకి ఇబ్బంది వస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయా పక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకువెళ్లారు.రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే,బయటకు వచ్చాక మేమంతాత మిళనాడువాళ్లం,రాష్ట్రంకో సంకలిసి కట్టుగా ప్రయత్నిస్తామని వారుచెప్పారు.మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్ బిఐ నుంచి అందరికీ ఈమెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు.ఇటువంటి వారివల్లే ఎపి బ్రాండ్ పడిపోతుంది.సిబిఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజి నెస్.2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్తో జూమ్‌కాల్లో చర్చించాను.ఎన్ఎండిసి రా మెటీరియల్ కోసం సిఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై 3సార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం.2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబాయి వెళ్లి టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో చర్చలు జరిపామన్నారు. దాంతో టాటాపవర్,టిసిఎస్ రాష్ట్రానికి వచ్చాయి. టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయబోతోంది.దావోస్ వెళ్లినపుడు కాగ్నిజెంట్ సిఇఓను కలిశా.విశాఖవస్తే 99పైసలకు భూమి ఇస్తామని టిసిఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది.రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమిప్రభుత్వ లక్ష్యమన్నారు.మేము భారతీ సిమెంట్స్,హెరిటేజ్ కు భూములు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇచ్చేటిసిఎస్,కాగ్నిజెంట్స్,డాటాసెంటర్లకుఇచ్చాం ,ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్ కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులు ఇచ్చాం.ఎపికి పెట్టుబడులురావాలి,2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్ తో భూములిచ్చాం.ప్రధాని మోడీజీ నుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది.మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు పశ్చిమబెంగాల్ అంగీకరించకపోతే టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది, వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్కు పెడితే గతంలో ఒక్కడూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి.హాస్పిటాలిటీ ,రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి.రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 50వేల హోటల్ రూమ్‌లు రావాలని సిఎం డైరక్షన్ఇచ్చారు.విశాఖ, తిరుపతి,కర్నూలు,అమరావతి,కాకినాడ,రాజమండ్రిలో పెద్దఎత్తున హోటల్స్ రాబోతున్నాయి.ఉద్యోగాల కల్పనే మాప్రభుత్వ లక్ష్యం రాష్ట్రంలో గత 14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ >>2



# హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లభించిన భారీ ఊరట

**హైదరాబాద్, ఆగస్టు1:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి హైకోర్టు నుంచి ఊరట లభించింది.ఆయనపై ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న పరువు నష్టం కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.ఈ తీర్పుతో సీఎం రేవంత్‌కు తాత్కాలికంగా ఓ న్యాయ విజయం లభించినట్టైంది.వివాదాస్పద ప్రసంగం.కోర్టులో కేసు 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే వివాదానికి కేంద్రంగా మారాయి. ఆ సభలో,బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను రద్దు చేస్తుంది,అని చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు.పరువు నష్టం దావా.ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. దీనిపై కోర్టు విచారణ ప్రారంభించింది.ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు,కేసు విచారణను కొనసాగిస్తోంది. కేసు క్రమంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో కొంతమంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో,వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు.హైకోర్టును ఆశ్రయించిన రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ కొనసాగుతున్న తరుణంలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసు రాజకీయ స్వార్థాలతో దాఖలు చేయబడినదేనని పేర్కొంటూ విచారణను నిలిపివేయాలని కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు,ఆయన వాదనలకు అనుకూలంగా స్పందించి, కేసును కొట్టివేయనున్నట్లు తీర్పు వెలువరించింది.ఈ తీర్పు ఆయనకు మాత్రమే కాకుండా, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీలు, వారి నాయకత్వం కూడా రాజకీయంగా ముందుకు వెళ్లేందుకు ప్రేరణ పొందింది. రేవంత్ రెడ్డి వంటి నాయకులు, తమ ప్రజాసేవ ద్వారా రాష్ట్రం అంతటా కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సమయంలో, రేవంత్ రెడ్డి వంటి నేతలు తన కృషి, సహనంతో రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుంటారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని కేసీఆర్ పిలుపు!

**హైదరాబాద్, ఆగస్టు1:**తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పార్టీమారిన 10మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని అధినేత కేసీఆర్ ధీమావ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.



ఎమ్మెల్యేల అనర్హతపై 3నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో కేసీఆర్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.ఈభేటీలో జూబ్లీహిల్స్ సహా 11నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు జరగడం ఖాయమని,అందుకు పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు సమాచారం.బనకచర్ల ప్రాజెక్టుపై ఉద్యమ పిలుపు ఉపఎన్నికల సన్నద్ధతతో పాటు,కేసీఆర్ బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడాప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చినట్లు తెలుస్తోంది.ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించినట్లు సమాచారం.ఈ అంశంపై భవిష్యత్తు కార్యాచరణను కూడా చర్చించినట్లు తెలుస్తోంది. రాజకీయ వ్యూహాలు,భవిష్యత్ కార్యాచరణ రాబోయే ఉపఎన్నికలు,బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించి నట్లు తెలుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని,తద్వారా ఆయా నియోజకవర్గాల్లో తిరిగి ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు.ఈ ఉపఎన్నికలను పార్టీకి అనుకూలంగా మార్చుకోవడానికి అవసరమైనవ్యూహాలపై చర్చించినట్లు సమాచారం.ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసే అవకాశం ఉంది.

# అనిల్ అంబానీకి ఈడీ సమన్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్‌అంబానీకి ప్రస్తుత సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బిగ్‌షాక్ ఇచ్చింది.రూ.17 వేల కోట్ల విలువైన రుణ మోసానికి సంబంధించిన కేసులో ఆయనపై ఆశాఖ దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో అనిల్‌అంబానీకి విచారణకు హాజరు కావాలని సమన్లు జారీచేసింది.ఆగస్టు 5న విచారణకు హాజరుకావాల్సిందిగా ఈడీ ఆదేశం ఈడీ తాజా సమన్ల ప్రకారం,అనిల్ అంబానీ ఆగస్టు 5,2025న విచారణకు హాజరుకావలసి ఉంటుంది.ఈవిచారణలో ఆయన్ను ఆర్థిక మోసాలకు సంబంధించిన అనేక అంశాలపై ప్రశ్నించనున్నట్లు అధికారులు తెలిపారు.50 కంపెనీలపై ఈడీ సోదాలు ఈ విచారణకు ముందు జూలై 24న ఈడీ పెద్ద ఎత్తునదాడులు జరిపింది.అనిల్ అంబానీకి చెందిన 50కంపెనీలు,25మంది వ్యాపార భాగస్వాములు,మరియు గ్రూప్‌కు చెందిన 35 కార్యాలయాల్లో అకస్మిక సోదాలు నిర్వహించింది.ఈ సోదాల్లో >>2



# తెలుగు రాష్ట్రాల్లోని స్కూళ్లకు వరుసగా 3 రోజులు సెలవులు

**హైదరాబాద్, ఆగస్టు1:** తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల విద్యార్థులకు శుభవార్త! వచ్చే వారం వరుసగా మూడురోజులు సెలవులురానున్నాయి.ఆగస్టు 8వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాధారణ సెలవు దినం ప్రకటించారు.ఆ మరుసటి రోజు,ఆగస్టు9న రాఖీపౌర్ణమి ఉన్నందున ప్రభుత్వాలు ఐచ్ఛిక సెలవుఇచ్చాయి.ఇక,ఆగస్టు 10వతేదీ ఆదివారం కావడంతో,శుక్రవారం ,శనివారాలకు కలిపి వరుసగామూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు లభించనున్నాయి.సెలవులను ఎలా ప్లాన్ చేసుకుంటున్నారు? ఈ వరుస సెలవులను విద్యార్థులు >>2

# తిరుమల లో రీల్స్ చేస్తే ఇక అంతే సంగతులు




**తిరుమల, ఆగస్టు1:** కలియుగ వైకుంఠం తిరుమలకొండ పై భక్తులు ఆధ్యాత్మిక భావంతో మెలగాలని,పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలని తిరుమల తిరుపతిదేవస్థానం కోరింది.ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొనేలా చూస్తున్న టిటిడికి భక్తులు సహకరించాలని విజప్తి చేసింది.తిరుమలలో ఆలయ పవిత్రతకు భంగం కలిగేలా రీల్స్,వీడియోలు చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి టిటిడి సిద్ధమైంది.ఇలాంటి తప్పులు చేయవద్దని భక్తులకు సూచించింది. తిరుపతి అలిపిరిలో,తిరుమలకొండపై రీల్స్ చేసి కొందరు సామాజిక మాధ్యమాల్లో చేర్చడం (అప్లోడ్)పై తీవ్రంగా పరిగణించింది.దీనిపై టిటిడి సంచన నిర్ణయం కూడా తీసుకుంది. ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనానికి వచ్చి రీల్స్‌ఫోటో షూట్ చేస్తూ తోటి భక్తులకు పలువురు ఇబ్బందులు కలిగించారు. అంతేగాక ఆలయం ముందు,మాఢవీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ,నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో చేర్చడంపై టిటిడి తీవ్రంగా పరిగణించింది.గతంలో జరిగిన అనేక తప్పిదాలపై టిటిడి కేసులు నమోదు,భక్తులపట్ల సంయమనం ధోరణితో వ్యవహరించింది. అయితే ఈ రీల్స్ పిచ్చి పవిత్రతకు భంగం కలిగేలా,ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతినేలా మారింది. ఏకంగా ఆలయం ముందు రీల్స్ చేయడాన్ని టిటిడి నిషేధించింది.దీనిపై టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు గట్టి నిఘా ఉంచాయి.

# డాక్టర్ నమ్రత సంచలన వ్యాఖ్యలు.. నేను నిర్దోషిని, త్వరలో నిజం బయటపెడతా




**హైదరాబాద్, ఆగస్టు1:** హైదరాబాద్ నగరాన్ని కుదిపేస్తున్న సరోగసి అక్రమాల కేసులో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గోపాలపురం పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి 5 రోజులపాటు పోలీసు కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన అనంతరం గాంధీ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె తాను ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు.ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేసి కేసు పెట్టించాడని పేర్కొన్నారు.తప్పు చేసినది నేనే అయితే చట్టం ముందు తల వంచుతాను,కానీ నేను నిర్దోషిని.త్వరలో అన్ని విషయాలు బయటపెడతాను" అని డాక్టర్ నమ్రత స్పష్టం చేశారు.సరోగసి అక్రమాల ఆరోపణలు పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం, డాక్టర్ నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా అనేక అక్రమాలు నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏజెంట్ల సహకారంతో అసోం రాష్ట్రానికి చెందిన మహిళల నుంచి పసిపిల్లలను కొనుగోలు చేసి,అవి సరోగసి పేరుతో దంపతులకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో చట్టపరమైన మార్గాలను పూర్తిగా పక్కనబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, వీర్యం, అండాలు నిబంధనలకు విరుద్ధంగా సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారని కూడా ఆరోపణలు వెలువడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా కలకలం ఈ ఘటన వెలుగులోకి రావడంతో సరోగసి నియమావళిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సంతానం కోసం ఎంతో ఆశతో, ఉన్న దంపతులను మోసగించి, చట్టవిరుద్ధంగా సరోగసి వ్యాపారం నడపడం పట్ల పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని.



# మంచిర్యాలలో సైబర్ మోసం గుట్టురట్టు


**హైదరాబాద్, ఆగస్టు1:** గుట్టుచప్పుడు కాకుండా ఇంటిలో సెటప్ ఏర్పాటు చేసి ఎవరికీ అనుమానం రాకుండా,గుర్తించకుండా అక్రమ సిమ్కార్డులతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దాడులకు పాల్పడింది.సైబర్ నేరస్తులు ఏర్పాటు చేసుకున్న సెటప్ను చూసి నివ్వెరపోయారు.ఆగమేఘాలపై అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా నల్గురు దొరకగా.ప్రధాననింది తుడితోపాటు ఇద్దరు పరారయ్యారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో సెటప్ చేసిన ఇంటిని గుర్తించి దాడి చేయడంతో సైబర్మోసాల గుట్టు వెలుగుచూసింది. అయితే కొంతకాలంగా సైబర్నేరాలు వరుసకట్టడంతో టెలికమ్యూనికేషన్, సెక్యూరిటీ బ్యూరో నిఘా పెట్టింది. దీంతో మంచిర్యాల జిల్లా నుంచి నేరదందా సాగుతుందని తెలుసుకొని రామగుండం పోలీసులతో కలిసి ఇంటిని కనుగొన్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టడంతో ఏడుగురుతో కలిపిన ముఠా టెలిగ్రామ్ అమాయకులకు ఫోన్లు చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.నకిలీ చిరునామాలు, పేర్లతో సిమ్ కార్డులను కొనుగోలు చేశారు. అయితే పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు పలవల్సుల సాయికృష్ణ అలియాస్ జార్రాజు ఆధ్వర్యంలో కలాపాలు సాగిస్తున్నారు.అయితే జగిత్యాల జిల్లాకు చెందిన బావు బాపయ్య (43) గతేడాది కంబోడియాకు వెళ్లి రెస్టారెంట్లో పనిచేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.అంతకుముందు వీరిద్దరు చండీ గఢ్ లో కలవడంతో సాయికృష్ణ ఉన్న కంబోడియాకు వెళ్లి ఆయనను కలుసుకున్నారు.అనంతరం స్వదేశానికి రావడంతో బాపయ్య >>2

# ఆ దేశంపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ : ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 1:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. వాణిజ్య ఒప్పంద గడువు ముగియకముందే ఆయన కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు.ఈ ఉత్తర్వుతో డజన్ల కొద్దీ వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధించారు.ట్రంప్ మాట్లాడుతూ,అమెరికా వ్యాపారాలకు అనుకూలంగా ప్రపంచ వాణిజ్యాన్ని పునర్నిర్మించడం లక్ష్యమని తెలిపారు.కొత్త సుంకాలు ఏడురోజుల్లో అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.69 దేశాలపై 10శాతం నుంచి41శాతం వరకు టారిఫ్‌లు విధించారు.అత్యధిక సుంకం సిరియాపై ఈ జాబితాలో సిరియాపై అత్యధికంగా 41 శాతం సుంకం విధించారు.అలాగే కెనడాపై 35 శాతం,భారత్‌పై 25 శాతం,తైవాన్‌పై 20 శాతం,స్విట్జర్లాండ్‌పై 39 శాతం టారిఫ్ విధించారు.భారత్‌పై 25 శాతం సుంకం నిర్ణయించారు.ఈ నిర్ణయం రెండు దేశాల వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.కొత్త సుంకాల జాబితా కొన్ని దేశాలపై విధించిన టారిఫ్‌లు ఇలా ఉన్నాయి: ఆఫ్ఘనిస్థాన్-15,అల్జీరియా-30,బ్రెజిల్-10, బంగ్లాదేశ్-20,ఇరాక్-35,లావోస్ - 40, మయన్మార్-40,శ్రీలంక-20,పాకిస్థాన్-19,జపాన్-15

అమెరికా వ్యాపారాలకు లాభమా?

ట్రంప్ నిర్ణయం అమెరికా తయారీ రంగానికి అనుకూలమని ఆయన అనుచరులు భావిస్తున్నా



రు.కానీ పలుదేశాలు ప్రతిస్పందనగా కొత్తసుంకాలను విధించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ ఉత్తర్వుపై అనేక దేశాలు ఎలా స్పందిస్తాయో చూడాలి. కొత్త సుంకాల కారణంగా వాణిజ్య సంబంధాలు ఉద్రిక్తం అయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.భారత్‌కు బిగ్ షాక్ ఇచ్చాడు.భారత దేశం నుంచి వచ్చే ఉత్పత్తులపై ఏకంగా 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తున్నట్టు తెలిపారు.ఈ టారిఫ్‌లు 2025 ఆగస్ట్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఇంధన వస్తువులు దిగుమతి చేసుకోవడమే ఈ చర్యలకు ప్రధాన కారణమని చెప్పారు.

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు - మంత్రి లోకేష్

>> పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్ ను కేబినెట్ ముందుకు తెస్తామన్నారు. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో చంద్రబాబు గారు మేము మీతోఉన్నాం, కలసికట్టుగా పనిచేద్దామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇడ్లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతా మని వారు చెప్పారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఏదేశం మార్పునకు సిద్ధంగా ఉంటుందో ఆ దేశం ఎక్కువ ఉద్యోగాలను సాధిస్తుంది. అందుకే కరిక్యులమ్లో ఎఐ అండ్ ఎంఎల్ ఉండాలని ఉన్నత విద్య ఛైర్మన్ కు స్పష్టంగా చెప్పాం, క్వాంటమ్ కంప్యూటింగ్ తెస్తున్నాం. సెప్టెంబర్ లో విశాఖకు టిసిఎస్!.. ఈ యేడాది సెప్టెంబర్లో విశాఖపట్నంలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమ వుతాయి. అక్టోబర్లో కాగ్నిజెంట్ వస్తుంది. ఎపి బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన సిఎం సింగపూర్ నుంచే ఆదేశాలు ఇచ్చారు. తప్పుడు ప్రచారం వల్ల స్టార్టప్ కంపెనీలకు అనుమానాలు వస్తాయి. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతంలో ఆర్ బిఐ, సెబీకి మెయిల్స్ పంపారు, ఇప్పుడు సింగపూర్లో మినిస్టర్స్, సెక్రటరీలకు పంపారు, నిన్నకోర్టులో కేసువేశారు. అయితే చంద్ర బాబు గురించి సింగపూర్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే వారి ఫిర్యాదులను పక్కన బెట్టారు. పరిశ్రమలకు సంబందించి మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఎందుకు అని ఆనాడు ప్రశ్నించారు. ఈరోజు భారత్ లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా హైదరాబాద్ తయారైంది. వందేళ్లకు సరిపడా విస్తరించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం ఉన్న ఎయిర్ పోర్టు సరిపోకపోవడంతో బెంగుళూరులో రెండో ఎయిర్ పోర్టు కడుతున్నారు. ముందుచూపుతో ఆలోచించి చంద్రబాబుగారు సిఎంగా ఉన్నపుడు హైదరాబాద్లో అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో డిజైన్ చేశారు, బాబు గారి తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు వాటిని కొనసాగించారు, అదే హైదరా బాద్ అదృష్టం, జగన్ మాదిరిగా అక్కడ అడ్డుపడలేదు, జగన్ లాంటి నాయకుడు ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యన్నారు.. ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టిం చినా రాష్ట్ర అభివృద్ధి ఆగదన్నారు.

## అనిల్ అంబానీకి ఈడీ సమన్లు

>> అనేక కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్‌డిస్కులు స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ చట్టం కింద సోదాలుఈడీ చేపట్టిన ఈ దాడులు ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద భాగంగా జరిగాయి. మూడు రోజులపాటు కొనసాగిన ఈ తనిఖీల్లో, అనేక ఆర్థిక లావాదేవీలపై ఆధారాలు వెలుగులోకి వచ్చాయని భావిస్తున్నారు. ఇందులో కొన్ని డాక్యుమెంట్లు విదేశీ లావాదేవీలకు సంబంధించి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని స్కూళ్లకు వరుసగా 3 రోజులు సెలవులు

>> మరియు వారి కుటుంబ సభ్యులు ఎలా ప్లాన్ చేసుకుంటున్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కొంతమంది ఈ సమయాన్ని బంధువుల ఇళ్లకు వెళ్లడానికి లేదా చిన్నపాటి విహారయాత్రలకు కేటాయించుకోవచ్చు. మరికొందరు తమ ఇళ్ల వద్దే విశ్రాంతి తీసుకుంటూ, కుటుంబ సభ్యులతో సమయం గడపడానికి ప్రాధాన్యత ఇవ్వవచ్చు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ సెలవులను అదనపు అధ్యయన సమయంగా ఉపయోగించుకునే అవకాశం కూడా ఉంది. పండుగల సందడిలో సెలవులు వరలక్ష్మీ వ్రతం మరియు రాఖీ పౌర్ణమి వంటి పండుగల నేపథ్యంలో ఈ సెలవులు రావడంతో, ఇళ్లలో పండుగ సందడి మరింత పెరగనుంది. సోదర సోదరీమణులు రాఖీ కట్టుకొని తమ అనుబంధాన్ని పంచుకుంటారు. మహిళలు వరలక్ష్మీ వ్రతం ఆచరించి అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటారు. ఈ సెలవులు పండుగల ఆనందాన్ని రెట్టింపు చేసి, కుటుంబ బంధాలను మరింత పటిష్టం చేయడానికి దోహదపడతాయని ఆశిస్తున్నారు.

## మంచిర్యాలలో సైబర్ మోసం గుట్టురట్టు

>> అక్కడి నుంచి సైబర్ నేరాల సెటప్ బాక్సును పార్సల్ ద్వారా పంపించి జన్నారంలో ఏర్పాటు చేయాలని సూచించడంతో బాపయ్య బావమరిది నిందితుడు రాజేష్ మద్దతుతో ఇంటిని అద్దెకు తీసుకొని ప్రారం భించారు. మరో నిందితుడు బావు మధుకర్ను సైతం కలుపుకున్నారు. తర్వాత ఓ నెట్వర్క్ డీలర్తో నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసుకున్నారు. దీంతో వారిద్దరితో పాటు రాజేశ్వర్లకు జీతం కూడా ఇస్తానని, వాటా సైతం ఉంటుందని నమ్మ బలికాడు. నిరుద్యోగి అయిన యాంద్రపు కామేశ్ (24) టెలిగామ్ నెంబర్ల కోసం నియమిం చుకో వడంతో డీలింక్ రూటర్లు, భారీస్థాయిలో చిరు నామాలేని సిమ్కార్డులు కొనుగోలు చేశారు. ఇలా సైబర్ నేరాలకు పాల్పడడంతో జాయింట్ ఆపరేషన్తో నిఘాపెట్టి నల్గురిని అదుపులోకి తీసు కున్నట్లు వివరించారు. కామేశ్, బావు బాషయ్య, మధుకర్(32) రాజేశ్వర్ (40)లను అదుపు లోకి తీసుకోగా సాయికృష్ణతో పాటు జయవర్ధన్, సింహాద్రి పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కనుగొనేం దుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సైబర్ మోసాలపై ఇంటర్నెట్ ప్రొవైడర్లను పరిశీలి స్తున్నట్లు తెలిపారు. నిందిత ముఠా నుంచి సిమ్ బాక్సులు, ఇంటర్నెట్మోడెం, నాలుగు మొబైల్స్, ల్యాప్టాప్లను స్వాధీనం చేసుకున్నారు.



## అకౌంటింగ్, బిల్లింగ్, సబ్సిడీపై ఫోకస్

హైదరాబాద్: విద్యుత్ పంపిణీ సంస్థలకు ఆర్థిక జవసత్వాలు కల్పించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ప్రధానంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు ఆర్థిక ఆరోగ్యాన్ని కల్పించేందుకు నియమాలను తెరముందుకు తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికావర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం పంపిణీ సంస్థల ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి గాను డిస్కమ్లకు అకౌంటింగ్, రిపోర్టింగ్, బిల్లింగ్, సబ్సిడీ చెల్లింపు ప్రక్రియను క్రమబద్ధీకరించనుంది, విద్యుత్ పంపిణీ చేయడంలో పంపిణీ సంస్థలు చేసిన పూర్తి వ్యయాలను రికవరీ చేయడానికి, విద్యుత్ సేకరణకు సంబంధించిన అన్ని ఖర్చులు పారదర్శకత్వ విధానంలో టారిఫ్ ను తీసుకోవడం జరుగేలా చర్యలు తీసుకుంటోంది. ఆమోదించేటప్పుడు పరిగణనలోకి వివిధ వర్గాలు వినియోగించిన విద్యుత్ ఖాతాల ఆధారంగా సబ్సిడీ కోసం డిమాండ్లను సేకరించే విధానానికి తెరలేపింది. ముఖ్యంగా త్రైమాసికం చివరి తేదీ నుండి 30 రోజుల్లోగా విద్యుత్ పంపిణీ సంస్థలు సంబంధిత నివేదికను సమర్పించాలని, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ల (ఎస్ఈఆరి) నివేదికను పరిశీలించి, త్రైమాసిక నివేదికను 30 రోజుల్లో సమర్పించాలని సూచించింది. కేటగిరీల వారీగా వినియోగించే ఇంధన ఖాతాల ఆధారంగా సబ్సిడీ కోసం డిమాండ్ల సేకరణ, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విద్యుత్ డిస్కంల పటిష్టం వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్ లేకుండా చూడాల్సి ఉంటుంది. విద్యుత్ రంగం స్థిరత్వం కోసం ఒక ఫ్రేమ్ వర్క్ అవసరం అయిన నేపథ్యంలో అనుచిత, పారదర్శకత లేని అకౌంటింగ్, అలాగే రాష్ట్రాలు వివిధ వర్గాలకు విద్యుత్ నిమిత్తం ఇస్తున్న సబ్సిడీల మొత్తాన్ని చెల్లించని లేదా ఆలస్యం చేయడం విద్యుత్ పంపిణీల ఆర్థిక ఇబ్బందులకు ఒక కారణంగా విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అలాగే ఈక్విటీ పై సహేతుకమైన రాబడి (ఆర్ఈ) ఈ రంగంలో పెట్టుబడులు నిర్ధారించడానికి అవసరమైన ప్రధాన కారకాల్లో ఒకటిగా రాష్ట్రాలకు నొక్కి చెప్పింది.

## పులులకు విషం పెట్టి చంపొద్దు.. అది నేరం

**హైదరాబాద్, ఆగస్టు1:** నగరం చుట్టూ అటవీ ప్రాంతం అంతరించడంతో పులులు బయటకు వస్తున్నాయని అటవీశాఖ ముఖ్య కార్యదర్శి సువర్ణ అన్నారు. గురువారంఆమె అరణ్యభవన్లో మీడియా ప్రతినిధులతో సవవేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ. పులి కంటే చిరుతపులి తెలువైంది. చిరుత ఒఆర్ఆర్ రెండు సార్లు దాటింది. ఇప్పటి వరకు ఎవరి పైనా దాడిచేయ లేదు ఆతర్వాత అది ఫారెస్ట్లోకి వెళ్ళిందన్నారు. నగరం చుట్టూ పక్కల ఆటవీ ప్రాంతం అంతరించడం, వాటికి అడవిలో సరైనఆహారం దొరక్కపోతే బయటకి వస్తున్నట్లు తెలిపారు. జంతువులు, మానవులపై ఎక్కువ దాడిచేసే అవకాశం ఉందన్న ఆమె నగరంలో చిక్కిన మగచిరుత 5నుండి 6 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఈ ఒక్క చిరుతకే ఇంత సమయం పట్టిందన్నారు. రాష్ట్రం లోపలు ప్రాంతాల్లో అవిఇంకా తిరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగాఉండాలి మూడువారాల తర్వాత ఈరోజు మంచి రేవులలో చిరుతచిక్కిందన్నారు. క్రూరమృగాల దాడిలో మనుషులు చనిపోతే పదిలక్షల ఎక్స్ గ్రేషియాప్రకటిస్తున్నాం. కానీ విషం పెట్టీ వీటిని చంపొద్దు. చంపితేఅటవీచట్టం కేసులు నమోదు అవుతాయని ఆమెహెచ్చరించా



రు. పులుల సమాచారం ఉంటే టోల్ 040 232317725 సమాచారం ఇవ్వాలని ఈ ఆమె ఈ సందర్భంగా విజప్తి చేశారు. ఫారెస్టుసీనయర్ ఆఫీసర్ శంకరన్ మాట్లాడుతూ. చిరుత పులులసంచారం పెరుగు తుంది కాని, పులుల సంతానం పెరగలే దన్నారు. మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తున్నాయని, మహబూబ్ నగర్ లో రెండు చోట్ల చిరుత పులులు సంచరిస్తూ మను షుల మీద దాడులు చేస్తున్నాయన్నారు. చిలు కూరు ప్రాంతంలో ఉన్న చిరుతను పట్టుకు న్నామని, గతంలో ఒక చిరుతను పట్టుకో వాలాం టే మూడు నెలలు పట్టింది చిలుకూరు ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా సునా యసంగా చిరుతను పట్టుకున్నమని, ఇందుకు వాకర్స్ కూడా ఎంతో సహకరించినట్లు ఆమె తెలిపారు.

## నాకు పార్టీ కార్యకర్తలే ముఖ్యం :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు1:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శుక్రవారం పార్టీనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కోఆరినేటర్లు పాల్గొన్న టెలికాన్ఫరెన్స్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో ఆయన పార్టీ భవిష్యత్ వ్యూహాలు, ప్రభుత్వ ప్రాధాన్యాలు, కార్యకర్తల ప్రాధాన్యం, నామినేటెడ్ పదవుల భర్తీవంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. చంద్రబాబు మాట్లాడుతూ, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించిన వారిని నిర్లక్ష్యం చేయబోమని స్పష్టం చేశారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను ప్రారంభించి, అర్హులైన వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. నా దృష్టిలో కార్యకర్తలే పార్టీకి పునాది, వారిని గౌరవించడమే మాకర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు. ప్రతిసంక్షేమ పథకాన్ని గతంలో ప్రభుత్వం చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సరిగా చేరలేదని, దానివల్ల పార్టీకి నష్టం జరిగిందని ఆయన విశ్లేషించారు. ఈసారి అలాంటి తప్పిదం పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ క్యాడర్‌కి దిశానిర్దేశం ఇచ్చారు. ఈ నెలలో ప్రారంభించబోయే అన్నదాత సుఖీభవ పథకం, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. రైతులకుఅన్యాయం అంతేకాకుండా, చంద్రబాబు గత ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని మాజీ సీఎం వైఎస్ జగన్ రైతులను మోసం చేశారని ఆయన ఆరోపించారు. రైతు భరోసా పేరుతో నిజమైన సాయం అందించకుండా అన్నదాతలను మోసగించారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో వ్యవసాయరంగం దెబ్బతిన్నదని, రైతుల అప్పులుపెరిగిపోయాయని, పంటల సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

## యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీకి యేడాది పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు1:** యువతకు ఉపాధి కల్పనకే యంగ్ ఇండియా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతలో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసిఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది. స్కిల్ యూనివర్సిటీ స్థాపించి నేటితో ఏడాది పూర్తయింది. ఈసందర్భంగా ముఖ్య మంత్రి కార్యాలయం ఓప్రకటన విడుదల చేసింది. యువతకు కాలేజీ చదువులు ముగిసిన వెంటనే ప్రైవేట్‌రంగంలో కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువతలో స్కిల్స్ లేకపోవడంతో ఉద్యోగాలు రావడం కష్టతరంగా మారింది. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో యంగ్ ఇండియాస్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో స్కిల్స్ పెంపొందించేందుకు 57ఎకరాల విస్తీర్ణంలోయూనివర్సిటీని ప్రభుత్వం నిర్మిస్తున్నది. ప్రైవేట్‌రంగంలో యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్రప్రభుత్వం యంగ్ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించింది. రాష్ట్రంలో అభివృద్ధిచెందుతున్న17ప్రాధాన్యరంగాలు, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు సరిపడే మానవవనరులనుతయారుచేసేలాకొత్తకోర్సు లనుఐటీపరిశ్రమల శాఖ రూపొందించింది. ఫార్మా, నిర్మాణం, బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఈకామర్స్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్‌విజువల్, ఎఫెక్ట్స్, గేమింగ్ తదితరాల్లో విద్యార్థులకు ఏడాది కాలంలో ఇక్కడ శిక్షణ ఇచ్చారని సిఎంకార్యాలయం తెలిపింది. ఎంటర్ప్రెన్యూర్షిప్లోబిబిఏ ప్రోగ్రామ్ ప్రారంభించబడింది. ఎఐ ఆధారిత వర్చువల్ యూనివర్సిటీ మరో రెండు నెలల్లో ప్రారంభిస్తారని పేర్కొంది. ఏడాదిగా తాత్కాలిక క్యాంపస్ నుంచి పనిచేస్తున్న యూనివర్సిటీ నుంచి 507 మంది విద్యార్థులు నైపుణ్యశిక్షణ పొందారు. స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన 416 మంది అభ్యర్థులు ఇప్పటికే ఉద్యోగాలు పొందారు. వీటిలో 82శాతం మందికి ఇప్పటికే వివిధ కంపెనీల నుంచి ఆఫర్ లెటర్లు పొందారు. తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో యంగ్ ఇండియా స్కిల్




యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఆదానీ, రెడ్డి ల్యాబ్స్, మహేంద్ర, ఫ్లిప్కార్ట్, జిఎంఆర్, హెచ్ఎస్బీ, ఆపోలో వంటి కార్పొరేట్ కంపెనీలు భాగస్వాములుగాఇందులోఉంటాయి. ఈయూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి కచ్చితంగా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణా ళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఎక్కువ మందికి నైపుణ్య కోర్సులను అందిం చేందుకు స్కిల్ యూనివర్సిటీ మరిన్ని ప్రణాళికలు రూపొంది స్తోంది. కేవలం యూనివర్సిటీలో కొందరికి శిక్షణ ఇస్తేనే సరిపోదని, భారీగా విద్యార్థులు ఉండే డిగ్రీ కాలేజీలు కేంద్రంగా నైపుణ్య కోర్సులను అందించాలని భావిస్తోంది. తొలి దశలో యుజిసి స్వయంప్రతిపత్తి హోదా పొందిన ప్రభుత్వ డిగ్రీ కాలేజాల్లో 2నుంచి 6 నెలల కాల వ్యవధి ఉన్న సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సింగపూర్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఐ)తో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని యంగ్ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఆగాహన ఒప్పందంకుదుర్చుకుంది. విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణను ఇచ్చి ఉద్యోగాలకు అర్హత సాధించే విధంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకున్నారు. సిఎం రేవంత్రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గత జనవరిలో సింగపూర్ పర్యటన సందర్భంగా ఈ ఎంఒయు కుదిరింది. సింగపూర్ ఐటీఈ టెన్త్ విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత వరకు, అలాగే ఆసక్తి ఉన్న ఏ వయస్సు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో ఉద్యోగానికి సిద్దమయ్యేలా శిక్షణ ఇస్తుంది. ఈ సంస్థలో ప్రస్తుతం 28వేల మంది శిక్షణ పొందుతున్నారు. ఇదే స్ఫూర్తితో ఏర్పాటైన స్కిల్ యూనివర్సిటీలో యువతకు సింగపూర్ ఐటీఐతో శిక్షణను ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకోవడం మన యువత నైపుణ్యాభివృద్ధికి మరింత సహకారం లభిస్తుంది. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్‌కాలేజ్ ఆఫ్ఇండియాలో స్కిల్‌యూనివర్సిటీ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున డిమాండ్ రావడంతో విశ్వవిద్యాలయంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనేక పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. వచ్చే ఏడాది10వేలమందికి ఉద్యోగాలు కల్పించాలని, యూనివర్సిటీకి ముచ్చెర్లలో పూర్తి స్థాయిక్యాంపస్ అందుబాటు లోకి వస్తే, ఏడాదికి 30వేల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్‌జిల్లాలో మహబూబ్నగర్ స్కిల్స్ ట్రైనింగ్ ఫర్ ఎంప్లాయిమెంట్ రెడినెస్ పేరుతో ప్రత్యేక ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీకాలేజ్, జడ్చర్లలోని బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీకాలేజ్, కొడంగల్లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్లను ఇందుకోసం ఎంపిక చేశారు. ఇక్కడి విద్యార్థులకు మార్కెట్లోని పోటిని తట్టుకొని ఉద్యోగ అవకాశాలు చేజిక్కించుకునే విధంగా ఇంగ్లీష్, ఇతర నైపుణ్య అంశాల్లో శిక్షణ ఇస్తారు.

## ఏపీలో మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ముఖ్యమైన నియమాలు ఇవే!




**విజయవాడ, ఆగస్టు1:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం గురించిన వివరాలు కింద ఇవ్వబడ్డాయి. ఈ పథకం మహిళా సాధికారతను ప్రోత్సహించడంతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సహాయపడటం దీని ముఖ్య ఉద్దేశ్యం. పథకం ముఖ్య ఉద్దేశ్యం ఈ పథకం ద్వారా మహిళలకు రవాణా ఖర్చులు తగ్గించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యం. ఇది ఉద్యోగాలు చేసే మహిళలకు, విద్యార్థినులకు, మరియు వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారే అవకాశం ఉంది. పథకం వర్తించే బస్సులు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద అన్ని పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, మరియు ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. గుర్తింపు పత్రాలు ఈ పథకం కింద ప్రయాణించడానికి మహిళలు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించాలి. ఉదాహరణకు: ఆధార్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ప్రయాణ నియమాలుఎక్కడైనా ప్రయాణం :మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. టికెట్:ప్రయాణ సమయంలో కండక్టర్ టికెట్ జారీ చేస్తారు, కానీ దానికి ఎలాంటి ఛార్జ్ ఉండదు. వయస్సు పరిమితి లేదు:ఈ పథకం అన్ని వయసుల మహిళలకువర్తిస్తుంది. చిన్నారులు, విద్యార్థినులు, ఉద్యోగినులు, మరియు వృద్ధులు కూడా దీనిని ఉపయోగించుకోవచ్చు. పథకంవర్తించని బస్సులు ఈ ఉచిత ప్రయాణ పథకం కింద కొన్ని ప్రీమియంబస్సులువర్తించవు. గరుడ, అమరావతి, ఏసీ, లగ్జరీ వంటి ప్రీమియం సర్వీసులకు ఈపథకం వర్తించదని గమనించాలి. ముఖ్యగమనిక: ప్రయాణం ప్రారంభించడానికి ముందు, మీరు ప్రయాణించాలను కుంటున్న బస్సు పథకం పరిధిలోకి వస్తుందో లేదో నిర్ధారించుకోవడానికి ఆర్టీసీ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని బస్టాండ్ కౌంటర్‌ను సంప్రదించడం మంచిది. ఉచిత బస్సుకు ఎవరు అర్హులు? ఆంధ్రప్రదేశ్‌లో, ఉచిత బస్‌పాస్‌లు ప్రధానంగా విద్యార్థులకు అందించబడతాయి. 12సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలు (బాలురకు 7వ తరగతి వరకు మరియు బాలికలకు 10వ తరగతి వరకు) వారి ఇంటి నుండి పాఠశాలకు మరియు తిరిగి నిర్దిష్ట దూరం (గ్రామీణ ప్రాంతాల్లో 20 కి.మీ., నగరాల్లో 22 కి.మీ.) లోపు ప్రయాణించడానికి ఉచిత బస్ పాస్‌లకు అర్హులు. ఈ పాస్‌లు సాధారణంగా సెప్టెంబర్ 30 వరకు జారీ చేయబడతాయి. అదనంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇతర వర్గాలకు రాయితీ పథకాలు మరియు ప్రయాణ ప్రయోజనాలను అందిస్తుంది, ఉదాహరణకు దితిగి కార్డు ఉన్న విద్యార్థులు, ఇది చాలా బస్సులలో 10 ఛార్జీల రాయితీని అందిస్తుంది.

## చిన్నారి మొదటిసారి పోలీసును చూసి సలాం చేసిన క్షణం

హైదరాబాద్ :ఒక చిన్నారి తన జీవితంలో మొదటిసారి నిజమైన పోలీసు అధికారిని చూసినప్పుడు జరిగిన హృదయస్పర్శి సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లోని ఓ బిజీ రోడ్డు మీద ట్రాఫిక్ నియంత్రిస్తున్న పోలీసు అధికారిని చూసిన ఐదేళ్ల బాలిక, తన తల్లితో కలిసి అతడి వద్దకు నడిచి వెళ్లి, ఆమె చిన్న గుండెలోని ఆనందాన్ని వ్యక్తం చేసింది. చిన్నారి ఆనందం బాలిక, పోలీసు అధికారి వద్దకు చేరుకుని, తన చిన్న చేతులతో ఒక సలాం చేసింది. మీరు సినిమాల్లో చూసినట్లే ఉన్నారు!" అంటూ ఆమె ఆనందంగా చెప్పడంతో అధికారి నవ్వేశాడు. ఆమె తల్లి మాటల ప్రకారం, బాలిక టీవీలో పోలీసుల గురించి చూసి, వారిని హీరోలుగా భావిస్తుంది. ఈ సంఘటనను ఆమె తల్లి మొబైల్‌లో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో, అది వేలాది మంది హృదయాలను గెలుచుకుంది. సామాజిక మాధ్యమాల స్పందన ఈ వీడియో శ్రీ ప్లాట్‌ఫారమ్‌లో వైరల్ అయ్యింది, ఇక్కడ వినియోగదారులు చిన్నారి యొక్క అమాయకత్వాన్ని, పోలీసు అధికారి యొక్క సానుకూల స్పందనను ప్రశంసించారు. ఒకవినియోగదారుఇలావ్రాశాడు, ఇలాంటిక్షణాలుపోలీసులపట్లప్రజలలోవిశ్వాసాన్నిపెంచుతాయి. మరొకరు, ఈ చిన్నారి ఆనందం చూస్తే ఎవరి మనసు ఆగిపోతుంది!అని వ్యాఖ్యానించారు. పోలీసుల పాత్రకు గుర్తింపు ఈ సంఘటన పోలీసు అధికారుల రోజువారీ కృషిని గుర్తుచేస్తుంది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం



ఈ ఘటనను స్వాగతిస్తూ, పిల్లలలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం తమ బాధ్యతలో భాగమని తెలిపింది. ఈ హృదయస్పర్శి క్షణం పోలీసుప్రజల మధ్య సంబంధాన్ని బలోపేతం చేసే ఒక చిన్న అడుగుగా నిలిచింది.

## భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం కుట్రే



**న్యూఢిల్లీ, ఆగస్టు1:** 2014 అక్టోబర్‌లో జరిగిన మైసూర్‌దర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం అప్పట్లో దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించిన ఈ ప్రమాదానికి కారణం సాంకేతికలో పమని అప్పట్లో భావించారు. కానీ దాదాపు దశాబ్దం తర్వాత వెలువడిన రైల్వే భద్రతా కమిషనర్ నివేదిక ఈ ఘటనకు సంబంధించిన అసలు నిజాలను బహిర్గతం చేసింది. ఈ ప్రమాదం యాదృచ్ఛికం కాదని, విధ్వంసక చర్యల ఫలితమేనని నివేదిక స్పష్టం చేస్తూ కొత్త మలుపు తిప్పింది. సదరన్ సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఎ.ఎం. చౌదరి నేతృత్వంలో జరిగిన విస్తృతదర్యాప్తులో సంచలన నిజాలు బయటపడ్డాయి. కావరా పేటరైల్వేస్టేషన్‌లోని రైలు పట్టాల ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా మార్చినట్లు రిపోర్ట్‌లో తేలింది. రైలుసాధారణంగా మెయిన్ లైన్‌లో ప్రయాణించాల్సినసమయంలో, పట్టాలసెట్టింగ్‌ను ఉద్దేశపూర్వకంగా మారుస్తూ, లూప్ లైన్ వైపు దారి మళ్లించారు. ఆసమయంలోలూప్ లైన్‌లో ఒక గూడ్స్ రైలు నిలిచి ఉండడంతో భాగమతి ఎక్స్‌ప్రెస్ వెనుక భాగంలోకి బలంగా ఢీకొని ఘోర లోపం కాదని స్పష్టం ప్రమాదానికి ఆటోమేటిక్ సిగ్నల్ లోపం లేదా పరికరాల వైఫల్యం కారణం కాదని నివేదికలో స్పష్టం చేశారు. సాధారణ రీతిలో ఈవ్యవస్థను మార్చడం అసాధ్యం. ప్రత్యేకంగా మానవ జోక్యంవల్లే ఈ మార్పు జరిగిందని, ఇది స్పష్టమైన విధ్వంసక చర్య అని నివేదిక పేర్కొంది. ప్రమాద సమయంలోట్రాక్‌లోని భాగాలను బలవంతంగా తొలగించడం, సిగ్నల్ సెట్టింగ్‌లోమార్పులుచేయడం వంటి ఆధారాలు దర్యాప్తులో లభించాయి. ఈ నివేదిక ఫలితంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నబలహీన ప్రాంతాలను గుర్తించి, పహారాను పెంచాలని సీఆర్ఎస్ రైల్వేలకు సిఫార్సు చేసింది. దీనిపై స్పందించిన రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ద్వారా భద్రతను బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. ప్రమాదానికి దారితీసిన పరిణామాలు ఇదిలా ఉండగా. ఈ ప్రమాదం సమయంలోలోకో పైలట్ జీ. సుబ్రహ్మణి ప్రదర్శించిన అప్రమత్తతను నివేదిక ప్రశంసించింది. ప్రమాదం గుర్తించిన వెంటనే ఆయన అత్యవసర బ్రేక్‌లను వేయడం వల్ల రైలువేగంతగ్గిందని, ఫలితంగాప్రమాద తీవ్రతతగ్గి, ప్రాణానష్టం జరగకుండా నివారించగలిగారని పేర్కొంది. సుబ్రహ్మణి ఈ ప్రశంసనీయ చర్యలను రైల్వేశాఖ గుర్తించాలని వివరించింది. అలాగే ఆయనకు అతి విశిష్ఠ రైల్ సేవా పురస్కార్ ఇవ్వాలని సీఆర్ఎస్ సిఫార్సు చేసింది. ఈ నివేదిక, రైల్వే భద్రత, విధ్వంసకర చర్యలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి రైల్వేలు తీసుకునే చర్యలు కీలకమని భావిస్తున్నారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD